భూమిని రక్షించుకోవాలి

మొక్కను నాటుతున్న ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్

భిక్కనూరు, ఏప్రిల్ 22 : ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి భూమిని రక్షించుకోవాలని తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం ధరిత్రి దినోత్సవం సందర్భంగా దక్షిణ ప్రాంగణంలో భూమిని కాపాడుతామని, ప్లాస్టిక్ వాడకన్ని తగ్గిస్తామని, పర్యావరణాన్ని కాపాడుతామని అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ హరిత, మోహన్‌బాబు, నారాయణ, హాస్టల్ వార్డెన్ యాలాద్రి, ఏపీఆర్వో సరి త, దిలీప్, శ్రీమాత, ఇంద్రకరణ్, కనకయ్య, సునీల్, శ్రీనివాస్, పోత న్న, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పరిశీలన

ఉప్పర్‌పల్లిలో పాఠశాలను పరిశీలిస్తున్న అధికారి

బీబీపేట్, ఏప్రిల్ 22 : మండలంలోని శివార్‌రాంరెడ్డిపల్లి, తుజాల్‌పూర్, ఉప్పర్‌పల్లి ఇస్సానగర్ గ్రామాల్లోని ఎంపీయూఎస్ ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా స్పెషల్ ఇరిగేషన్ ఏఈ పవన్‌కుమార్ సోమవారం పరిశీలించారు. తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, తరగతి గదులను ఆయన పరిశీలించారు. సమస్యలు ఏమైనా ఉంటే జూన్ 10లోగా తెలియజేయాలన్నారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలి

కామారెడ్డి, ఏప్రిల్ 22 : అమ్మ ఆదర్శ పాఠశాలలపై సందేహాల నివృత్తి కోసం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీరాజం జిల్లా విద్యాధికారి రాజుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించి సందేహాల నివృత్తి కోసం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. వేసవి సెలవుల్లో అందరికి అందుబాటులో ఉండేలా, సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని కోరగా అందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

రైతులను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- వరికి రూ.500 బోనస్ ఇవ్వాల్సిందే
- మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

అంచనూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్ధన్

దోమకొండ, ఏప్రిల్ 22: అసెంబ్లీ ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తున్నదని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. మండలంలోని అంచనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరికి రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలుచేయడంలేదని మండిపడ్డారు.ఇప్పటికీ సగం మంది రైతులకు రైతుబంధు ఇవ్వలేదన్నారు. సీజన్‌కు అనుకూలంగా పెట్టుబడి సాయం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంధ్ర మధుసూదన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి, దోర్నాల లక్ష్మణ్, నరేశ్ కుమార్, సీడీసీ మాజీ చైర్మన్ ఐరేని నర్సయ్య, పాలకుర్తి శేఖర్, గజవాడ శ్రీకాంత్, బుర్రి రవికుమార్, నారా గౌడ్, కిషన్ రెడ్డి, బొమ్మెర గంగాధర్ ఉన్నారు.

మొబైల్ ఫోన్ల అందజేత

బాధితులకు సెల్ ఫోన్లు అందజేస్తున్న పట్టణ ఎస్‌హెచ్‌వో కృష్ణ

మాచారెడ్డి/బాన్సువాడ, ఏప్రిల్ 22 : మాచారెడ్డి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బాలయ్య మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి మొబైల్‌ను ట్రేస్ చేసి బాధితుడికి సోమవారం పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఫోన్లు పోగొట్టుకున్న పది మంది బాధితులకు బాన్సువాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో కృష్ణ రికవరీ చేసి అందజేశారు. ఇప్పటివరకు సుమారు 600 మంది బాధితులు ఫోన్లు పోయినట్లు ఫిర్యాదులు రాగా, ఇప్పటి వరకు 270 సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. సెల్‌ఫోన్ల రికవరీలో సహకరించిన పోలీస్ సిబ్బంది సీఈఐఆర్ ఆపరేటర్ రాజేశ్‌ను ఎస్‌హెచ్‌వో అభినందించారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 22 : దివ్యాంగులు ఓటుహక్కును వినియోగించుకోవాలని విజ్ఞాన్ దివ్యాంగుల సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిప్ప దుర్గాప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చే నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల్లో నిర్లక్ష్యం చేయకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సబ్ కమిటీ చైర్మన్ వంగ ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు గాడి నర్సింహులు, నాయకులు స్వామి, రాజు పాల్గొన్నారు.

రాజంపేట్ మండలంలో ప్రచారం

ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

రాజంపేట్, ఏప్రిల్ 22 : ఎల్లారెడ్డి నియోజకవర్గం పరిధిలోని రాజంపేట మండలం బస్వన్నపల్లి, ఆర్గొండ, కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం, సిద్దాపూర్ గ్రామాల్లో జహీరాబాద్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌కు ఓటు వేసి గెలిపించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల నాయకులు ఎర్ర ప్రణీత్ రెడ్డి, సల్మాన్, సంతోష్‌రెడ్డి, వినోద్, బన్సీలాల్, ఆయాగ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగొళ్లు వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ చంద్రమోహన్

ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 22 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. మండలంలోని క్యాసంపల్లిలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేశారు. ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించి ప్రమాణాలకు లోబడి ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. తరుగును తీయొద్దని సూచించారు. తూకంవేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. మిల్లు యజమానులు కూడా హమాలీలను ఎక్కువ మందిని పెట్టుకోవాలన్నారు. లారీలు వచ్చిన వెంటనే ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకొని ట్రక్‌షీట్ అక్‌నాలెడ్జ్‌మెంట్ జారీ చేయాలని తెలిపారు. తరుగుతీసి రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయాలి

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 22 : నిర్మాణం పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ గంగాధర్ తెలిపారు. బాన్సువాడ నుంచి బోర్లం గ్రామానికి వెళ్లే దారిలో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి మున్సిపల్ చైర్మన్ సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎజాస్, కౌన్సిలర్ నర్సగొండ పాల్గొన్నారు.

అగ్నివీర్‌పై అవగాహన

కామారెడ్డి, ఏప్రిల్ 22 : కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో ఎయిర్ ఫోర్స్ అధికారులు సందీప్, అనిల్ సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ విభాగాల్లో ఉద్యోగాలు పొందేందుకు ఈ అవగాహన కార్యక్రమం చాలా ఉపయోగపడుతున్నాదని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందురు కృషి చేయాలని, అందుకు క్రమ శిక్షణ చాలా అవసరమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా క్రీడల విభాగం కన్వీనర్ దామోదర్‌రెడ్డి, ఐక్యూఏసీ సమన్వయకర్త చంద్రకాంత్‌రెడ్డి, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, చంద్రశేఖర్, అనిల్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎయిర్ ఫోర్స్ అధికారులు

విద్యార్థినులకు కంటి పరీక్షలు

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 22 : పట్టణంలోని కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థినులకు సోమవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 187 మందికి పరీక్షలు చేయగా, 20 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. ఒకరిని వైద్యం కోసం సరోజినీ దేవి కంటి దవాఖానకు తరలించనున్నట్లు వైద్యులు తెలిపారు. శిబిరంలో డాక్టర్ హరికిషన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

గాంధారి, ఏప్రిల్ 22: ఎర్త్ డేను పురస్కరించుకొని మండలంలోని పొతంగల్ కలాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం బామన్‌నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేస్తామని ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌రాథోడ్ తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

- వైన్స్ నిర్వాహకులకు నోటీసులు
- రూ.5వేల జరిమానా విధించిన పంచాయతీ శాఖ అధికారులు

గాంధారి, ఏప్రిల్ 22: 'రోడ్డు పక్కనే ప్లాస్టిక్ వ్యర్థాలు' అనే శీర్షికతో నమస్తే తెలంగాణ దినపత్రికలో సోమవారం ప్రచురితమైన కథనానికి పంచాయతీశాఖ అధికారులు స్పందించారు. వ్యర్థాలను మంగళవారం తొలగించారు. పర్మిట్ రూమ్‌లో మద్యం సేవించిన అనంతరం ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్ ప్యాకెట్లను రోడ్డు పక్కనే పారబోయడంపై వైన్స్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేయడంతోపాటు రూ.5వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేశ్వర్ మాట్లాడుతూ.. వైన్స్ ఎదుట వాహనాలను ఇష్టారీతిన వాహనాలు నిలుపడంతో రోడ్డుపై ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడుతున్నదని, పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎక్కడబడితే అక్కడ చెత్త పడేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డంపింగ్‌యార్డుకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో రాజ్‌కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కారోబార్ సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

రోడ్డుపక్కన పారబోసిన వ్యర్థాలను తొలగింపజేస్తున్న పంచాయతీశాఖ అధికారులు

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

తహసీల్దార్లు, సెక్టోరల్ అధికారులకు సూచనలిస్తున్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి

మద్నూర్, ఏప్రిల్ 22 : జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా ఎలాంటి ఆటంకాలు లేకుండా లోక్‌సభ ఎన్నికలను సైతం ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బూత్‌లెవెల్ అధికారులతో తహసీల్దార్లు, సెక్టోరల్ అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు. సమావేశంలో తహసీల్దార్లు ముజీబ్, సురేశ్, వేణు, భిక్షపతి, రేణుక, దశరథం, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో స్కూల్‌డే

బిచ్కుంద, ఏప్రిల్ 22: మండలంలోని హస్గుల్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం స్కూల్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రీ స్కూల్ చిన్నారుల ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందజేశారు. అంగన్‌వాడీల్లో అందజేస్తున్న సేవలపై సీడీపీవో సునంద వివరిస్తూ.. గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కొమురవ్వ, అంగన్‌వాడీ టీచర్, ఆయాలు పాల్గొన్నారు.

స్కూల్‌డేలో పాల్గొన్న చిన్నారులు, వారి తల్లులు, అంగన్‌వాడీ సిబ్బంది

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

మద్నూర్, ఏప్రిల్ 22 : మండలంలోని ధన్నూర్ గ్రామంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు షుగర్, బీపీతోపాటు కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ శశికుమార్, ప్రమోద్, రెడ్‌క్రాస్ సొసైటీ వైస్‌చైర్మన్ విక్రమ్, కోశాధికారి దస్తీరాం, మండల చైర్మన్ ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏవో నదీముద్దీన్

పెద్ద కొడప్‌గల్, ఏప్రిల్ 22: మండల కేంద్రంలోని సొసైటీలో సోమవారం జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నదీముద్దీన్ మాట్లాడుతూ.. జొన్నలను దళారులకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. క్వింటాలుకు రూ.3180 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిట్లం క్లస్టర్ ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ, అలీమ్, కార్యదర్శి సందీప్, నర్సింహులు, ఏఈవోలు రూప, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం ఉపాధి పనులు చేపట్టాలి

బిచ్కుంద, ఏప్రిల్ 22: ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారం పనులను పూర్తి చేస్తేనే గిట్టుబాటు కూలి డబ్బులు వస్తాయని ఇన్‌చార్జి ఎంపీడీవో గోపాల్ సూచించారు. మండలంలోని బండారెంజల్ గ్రామంలో కొనసాగుతున్న పనులను సోమవారం పరిశీలించారు. పనులు చేపట్టిన ప్రాంతంలో కూలీలకు నీడ, తాగునీరు తదితర వసతులు కల్పించాలని ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శికి సూచించారు.

కూలీల హాజరుశాతం పెంచాలి..

పెద్ద కొడప్‌గల్, ఏప్రిల్ 22: ఉపాధి హామీ పనులకు కూలీల హాజరు శాతాన్ని పెంచాలని ఎంపీడీవో సూర్యకాంత్ సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో 150 మందికి తగ్గకుండా కూలీలు హాజరయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో సింగిల్ ఫేస్ మోటర్ల వద్ద వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాలన్నారు. శానిటేషన్, వాటర్ ట్యాంకు క్లోరినేషన్, నర్సరీల నిర్వహణపై సూచనలు చేశారు. సమావేశంలో ఏపీవో సుదర్శన్ పాల్గొన్నారు.

సూక్ష్మ కళాకారుడికి సన్మానం

కళాకారుడు బాలుకు మెమెంటో ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్సై మోహన్‌రెడ్డి

బిచ్కుంద, ఏప్రిల్ 22: మండల కేంద్రానికి చెందిన సూక్ష్మకళాకారుడు, చిత్రకారుడు బాసబాలును రచ్చ జగన్నాథ్ స్మృతి సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఎస్సీ వాడ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలుకు ఎస్సై మోహన్‌రెడ్డి మెమెంటో, ప్రశంసాపత్రం అందజేశారు. హెచ్ఎం శివకాంత్, ఉపాధ్యాయుడు సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, BUSI SAINATH S/o. BUSI LASMANNA R/o. H.No. 4-3-1/31A/10 , SHIVAJI NAGAR, BHAINSA NIRMAL DIST, TS Changed My Name As BHUSI SAINATH S/O. BHUSI LASMANNA

NT-334506

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మూడు రాష్ట్రాల ఆరాధ్యదైవం
భక్తుల కొంగు బంగారం..

హనుమాన్ జయంతి వేడుకలకు సలాబత్‌పూర్ ఆలయం ముస్తాబు

సలాబత్‌పూర్ ఆంజనేయ స్వామి ఆలయం, ఇన్‌సెట్‌లో స్వామివారి మూలవిరాట్

మద్నూర్, ఏప్రిల్ 22 : మూడు రాష్ట్రాల ఆరాధ్య దైవం, భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విలసిల్లుతున్నది సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయం. దక్షిణ ముఖ హనుమాన్‌గా ఈ మందిరం ప్రసిద్ధి గాంచింది. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన మద్నూర్, దెగ్లూర్ మధ్యన ఉన్న ఈ ఆలయం హనుమాన్ జయంతి వేడుకలకు ముస్తాబైంది. రంగురంగుల విద్యుద్దీపాలు, కాషాయ జెండాలతో అందంగా అలంకరించారు. మంగళవారం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఏటా హనుమాన్ జయంతి సందర్భంగా ఇక్కడ మూడు రోజులపాటు జాతర కొనసాగుతుంది.

నేడు ప్రత్యేక కార్యక్రమాలు..

హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరగనున్నాయి. తెల్లవారుజామున 2-45 గంటల నుంచి 5-45 వరకు స్వామివారికి లఘు రుద్రాభిషేకం, 5-45కు స్వామివారి జననం, హారతి, ప్రసాద వితరణ, భక్తుల దర్శనం, పల్లకీ సేవ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు తీసుకువస్తారు. భక్తులకు అన్నదానం చేస్తారు. బుధవారం కుస్తీ పోటీలను నిర్వహిస్తారు.